# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 09 మే, 2024,
పేజీలు 04


# పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి



**- ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా.**

**అదిలాబాద్ మే 08 సూర్య మేజర్ న్యూస్**

పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని,ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్,రిటర్నింగ్ అధికారి రాజర్షి షా,అన్నారు ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్స్ శిక్షణ కార్యక్రమాన్ని బుదవారం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల రోజు పోలింగ్ ప్రక్రియ సజావుగా,సునిశితంగా పరిశీలించడానికి మైక్రో అబ్సర్వర్లను నియమించడం జరిగిందని అన్నారు.మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాల దారులు,మాక్ పోల్ తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియ నిబంధనల కనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని సూచించారు. తరువాయి..2లో

## ఆదిలాబాదు ప్రజలు ఆదరించేది ఎవరినో....?

**- హస్తం గెలుపుకు కాంగ్రెస్ పథకాలు ఫలితాలను ఇచ్చేనా..? - కారుకు వలసలతో ఖాళీ అవుతున్న వైనం - కమలంలో కులాల కుమ్ములాట**

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,08మే,సూర్య మేజర్ న్యూస్**



ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఆదిలాబాదు ప్రజలు ఆదరించేది ఎవరినోననే ఉత్కంఠ కొనసాగుతున్నది.ఆదిలాబాదు పార్లమెంట్ స్థానంలో ఉన్న ఏడు నియోజక వర్గాలలో బోథ్ ఒక నియోజకవర్గంలో మాత్రమే కాంగ్రెస్ శాసన సభ ఎన్నికలలో విజయాన్ని కైవసం చేసుకున్నది.బిఆర్ఎస్ మీద ఉన్న వ్యతిరేక పవణాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకున్ని ఈ నియోజకవర్గం నుండి గెలిచేలా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల సమయంతో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అవుతున్నారనే అపవాదును మూట కట్టుకుంటున్నారు.దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్ధి విజయావకాశాలపై ఎన్నికల హామీలు ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయిని ప్రజలతో పాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కారు పార్టీకి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు శాసన సభ ఎన్నికల ఫలితాల అనంతరం ఇతర పార్టీలలో చేరడంతో ఉన్న నాయకులతోనే బిఆర్ఎస్ అభ్యర్ధి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఎన్నికలలో ప్రజలు ఏమేరకు ఆదరిస్తారో వేచి చూడాల్సిందే..,!



కమలంలో కూలాల కుమ్ములాటలు ఆదిలాబాదు టికెట్‌ను సోయం బాపురావుకు కాదని గెడెం నగెష్‌కు కేటాయించడంతో జిల్లాలోని ఆదివాసి తెగల మధ్య చిచ్చు రాజేసింది.మరో వైపు సిట్టింగ్ వ్యక్తికి కాకుండా పార్టీలో చేరిన గెడెం నగెష్ భారతీయ జనతాపార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో కొందరు వ్యతిరేకిస్తూ వచ్చారు.ఆదిలాబాదు పార్లమెంట్ అసెంబ్లీ ఏడు స్థానాలలో నాలుగు స్థానాలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందారు.వీరి ప్రచారం ఏమేరకు బిజెపి పార్లమెంట్ అభ్యర్ధి గెలుపుకు దోహదపడుతుందో వేచి చూడాల్సిందే..!

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా

# వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి,08మే,సూర్య మేజర్ న్యూస్**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోళ్లు, సి ఎం ఆర్ సరఫరా తదితర అంశాల పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని తెలిపారు. అవసరమైన చోట ధాన్యం మిల్లులకు తరలింపుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగ్స్ అందుబాటులో



ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా టార్పా లీన్లు, టెంట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కాల్పించాలని ఆదేశించారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను పరిశీలించి రోజూ వారి రిపోర్టులను సమర్పించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సి ఎం ఆర్ సరఫరా వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మిలర్ల వారిగా లక్ష్యం, సరఫరా, పెండింగ్ పై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ వో నందిత, డీఎం సివిల్ సప్లైయిస్ శ్రీకళ, డీసీవో నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వాక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిస్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,08, సూర్య మేజర్ న్యూస్ :**




లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ రోజు అర్హత గల ప్రతి ఒక్కరు నిస్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. స్వీప్ యాక్టివిటీస్లో భాగంగా బుధవారం జిల్లాలోని ఆర్.కె.-5 గని ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, స్వీప్ నోడల్ అధికారి ఎస్. కిషన్తో కలిసి గని కార్మికులకు ఓటు హక్కు ఆవశ్యకత, వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన “ఓటు హక్కు” వజ్రాయుధం వంటిదని, ఎలాంటి బేధాలు లేకుండా దేశ పౌరులందరికీ సమానమైన హక్కు అని, ఈ హక్కును సద్వినియోగం చేసుకొని దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటు పడే సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్లో పాల్గొన్న వారు తమ బంధువులు, స్నేహితులు, నివాస పరిసర ప్రాంతాలలో అర్హత గల వారు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. లోకసభ ఎన్నికలలో భాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగనున్న పోలింగ్ కార్యక్రమంలో అర్హత గల ప్రతి ఒక్కరు పాల్గొని నిర్భయంగా, నిస్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం అందరికీ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు ఆవశ్యకతపై చేసిన ప్రదర్శన అందరికీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆర్.కె. -5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, సేఫ్టీ అధికారి శివయ్య, వెల్ఫేర్ అధికారి రణదీప్, ఫిట్ కార్యదర్శి నర్సింగరావు, జె.డి.ఎం. రాంచందర్, పి. కుమార్, సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 09 మే 2024

# పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి

## - ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి...



ఈ అంశాల పై జనరల్ అబ్జర్వర్ దృష్టి కి తీసుకెళ్లాలని, పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు,సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాట్లు, ప్రతీది వ రి శీ లిం చా ల ని కోరారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈవీఎం,లు పనిచేయక పోతే వాటి స్థానంలో వేరే ఈవీఎంలు



ఎలా అమరుస్తున్నారో పరిశీలన చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని కోరారు.మైక్రో అబ్జర్వర్స్ ఈ శిక్షణలో అన్ని అంశాల పై అవగాహన కల్పించుకొని పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.అలాగే పోలింగ్‌కు సంబంధించిన నివేదికలను సకాలంలో ఎప్పటికప్పుడు పంపాలని తెలిపారు. మాక్ పోల్ ఉదయం 5.30 కు ఏజెంట్ల సమక్షంలో నిర్వహించాలని ఆన్నారు.పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వహిస్తున్న విధులు, టెండర్, ఛాలెంజ్ ఓటింగులు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి రాజర్షిషా మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన 190 మంది మైక్రో అబ్జర్వర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నడిచేలా మైక్రో అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని సూచించారు. అనెగ్జర్ -28 ప్రకారం 18 అంశాలకు చెందిన వాటిపై ఎప్పటికప్పుడు నివేదికలు జనరల్ అబ్జర్వర్ కు నేరుగా పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని, పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధి విధానాలు అమలు అవుతున్నాయా లేదా పరిశీలించాలని అన్నారు. మాక్ పోల్, ఇ.వి.ఎం. యంత్రాల సీల్, అభ్యర్థికి సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17-ఏ రిజిస్టర్ నిర్వహణ, పోల్ పూర్తి అయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని, ఎన్నికల నిర్వహణలో ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.పోలింగ్ ప్రక్రియ ఎలా సాగుతున్నది గమనించడమే మైక్రో అబ్జర్వర్స్ పాత్ర అని ఈ శిక్షనను శ్రద్ధగా విని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకుడు లక్ష్మన్,మైక్రో అబ్జర్వర్స్‌లకు అవగాహన కల్పించారు.

## హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కాగజ్ నగర్, మే 8, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని సర్ సిల్క్ ఎఫ్ కాలనీ లోక్ నాథ్ బాబా ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామి ఇచ్చారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## -శ్రీరాంపూర్ ఎస్ఐ ఎం. సంతోష్



**నస్పూర్, మే 08, సూర్య మేజర్ న్యూస్:**

ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగపరచుకోవాలని శ్రీరాంపూర్ ఎస్ఐ ఎం. సంతోష్ కోరారు. బుధవారం రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త రోడ్డు ఏరియా లోని సాయి నగర్, హనుమాన్ నగర్‌లో సిఆర్పిఎఫ్ సిబ్బంది సహాయంతో ఎస్ఐ, పోలీస్ స్టేషన్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఎన్నికల గురించి వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి ఏరియాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలంలో దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కాలనీ వాసులు నివాస ప్రాంతాలు, జంక్షన్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## నిర్మల్ జిల్లాలో నిన్న రెడ్ జోన్, నేడు ఆరెంజ్ జోన్



**నిర్మల్ ప్రతినిధి (మే 7), సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో 45 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్న మండలాలను సోమవారం వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ ప్రకటించింది. రెడ్ జోన్లో నర్సాపూర్, కడెం, దస్తురాబాద్, తానూర్, లక్ష్మణ్ చందా, భైంసా, ఖానాపూర్ మండలాలు ఉన్నాయి.కాగా మంగళవారం రెడ్ జోన్లో ఉన్న మండలాల్లో ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఆ మండలాలను వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ జోన్‌కి మార్చారు.ఈ మండలాల్లో 40-45 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## అడ్వకేట్ పై దాడిని తీవ్రంగా ఖండించిన పలు ఉద్యోగ మిత్రులు

**ఖానాపూర్ ,మే 8, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలో ఇటీవల శివాజీ నగర్‌కు చెందిన అడ్వకేట్ వెంకట్ మహేంద్ర పై ఖానాపూర్‌కి చెందిన యువకులు చేసిన దాడిని పలు ఉద్యోగ మిత్రులు ఖండించారు. ఈ మేరకు బుధవారం వెంకట్ మహేంద్రను పరామర్శించి మాట్లాడారు.ఈ చర్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఇందులో లక్ష్మీ నర్సయ్య, దశరథ్, రాజు, కృష్ణ మోహన్, మహేశ్వర్, రాజేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేశ్వర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## - క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : చేరాల వంశీ

**లక్సెటిపేట్,08మే,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాలో అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాల,కళాశాలలపై చర్యలు తీసుకోవాలని,అదే విధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల,కళాశాల గుర్తింపు రద్దు చేయాలని జాతీయ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఏఓకి బుధవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని, అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా (గుర్తింపు కూడా లేకుండా) జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుక వస్తున్న ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలు వారి యొక్క బోర్డ్స్,ఫ్లెక్సీలు పెట్టి అమాయకులైన విద్యార్థుల దగ్గర నుంచి అడ్మిషన్లు చేసుకుంటూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని, మరికొన్ని పాఠశాలలో ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకున్న యాజమాన్యాలు వారి ఇష్టం వచ్చిన భవనంలోకి పాఠశాలలను, కళాశాలలో మార్చి కనీసం విద్య అర్హత లేని టీచర్లతో పాఠాలు బోధిస్తున్నారని, యాజమాన్యాలు అనుమతులు లేకుండా పాఠశాలలు కళాశాల నిర్మించడమే కాకుండా అడ్మిషన్ల రూపంలో విద్యార్థులను అడ్మిషన్ చేస్తూ ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని త్రాగుతున్నారని అన్నారు, తల్లిదండ్రులు ఎవరు కూడా కార్పొరేట్ విద్య సంస్థలు చెప్పే మాయమాటలు నమ్మి మీ పిల్లలని ఆ పాఠశాలలు కళాశాలలో చేర్పించవద్దని సూచించారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాల,కళాశాలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని, అదేవిధంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకొని అమాయకులైన విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతి పత్రం అందజేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ విద్యార్థి సమైక్య మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సామల శివ తేజ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

**కడెం,మే 8, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని దోస్తునగర్ గ్రామంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు బుధవారం రోజున విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దోస్తునగర్ గ్రామంలోని ఓ కిరాణా షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన గుడుంబా తయారీకి ఉపయోగించే ముడిసరుకు అయిన 14 క్వింటాళ్ల నల్ల బెల్లం 68 కిలోల పట్టికను స్వాధీనం చేసుకొని దుకాణ యజమాని పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమంగా గుడుంబా తయారీ ముడి సరుకు అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు విచ్చరించారు. ఈ దాడుల్లో జిల్లా మండల ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు

# ఈ నెల 10 వరకు పెంపు

### - రిటర్నింగ్ అధికారి రాజర్షి షా

**అదిలాబాద్ మే 08 సూర్య మేజర్ న్యూస్,**

విఎఫ్సి,ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు ఈ నెల 10 వరకు పొడిగించినట్లు జిల్లా రిటర్నింగ్ అధికారి రాజర్షి షా అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్



కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు.మరో రెండు రోజుల గడువు పెంచిందని,ఈ నెల 8 వ తేది వరకు గడువు ఉండగా మే 10 వరకు రెండు రోజుల అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## ఇంటి వద్ద నుంచే ఓటుహక్కుని వినియోగించుకున్న వృద్ధులు, దివ్యాంగులు

### - కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరు ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 మే సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సిర్పూరు, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లోని వృద్ధులు, దివ్యాంగులు ఇంటినుండే ఓటు హక్కుని వినియోగించుకున్నారని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరు, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని 001 సిర్పూరు, 005 ఆసిఫాబాద్ నియోజక వర్గాలలో 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగుల కొరకు ఇంటివద్దే ఓటు వినియోగించుకొనుటకు సిర్పూర్ నియోజక వర్గంలో 127 మంది దరఖాస్తు చేసుకోగా హెరీం ఓటింగ్ ద్వారా 122 మంది ఓటుని వినియోగించుకున్నారని చెప్పారు. ఆసిఫాబాద్ నియోజక వర్గంలో 29 మంది దరఖాస్తు చేసుకోగా 29 మంది వందశాతం తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారని అన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ని ఈ నెల 10-05-2024 వరకు పొడిగించినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు ఆసిఫాబాద్ నియోజక వర్గం నుండి 2420 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా ఈరోజు వరకు 2039 మంది ఉద్యోగులు ఓటుని వినియోగించుకున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ కొరకు 1415 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 1246 మంది ఓటుహక్కుని వినియోగించుకున్నారు. ఈరోజు వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటుని వినియోగించుకోని వారు మరో రెండు రోజులు అవకాశం ఉన్నందున ఓటుని వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**కాసిపేట,మే 08, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. బుధవారం ముత్యంపల్లి గ్రామం నుండి మాజీ వార్డ్ మెంబర్ ఏల్పుల గంగ బుచ్చయ్య తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, ముత్యంపల్లి అధ్యక్షుడు ధారవేని రాజయ్య, రేషవేని ఓదెలు, పుర్ర కుమార స్వామి,మైదాం రమేష్, గోలేటి స్వామి,రేషవేని స్వామి, ఏల్పుల బుచ్చయ్య,ఔరగాని రాజయ్య,శ్రావణ్,కొండయ్య,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**లక్ష్మణ చాంద,మే 8,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని చామన్ పెల్లి గ్రామ రైతులు బుధవారం రోజున



వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యాన్ని త్వరగా కొనాలన రోడ్డుపైన బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో రోడ్డుపై రాకపోకలు నిలిచి వాహనాలు ఆగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ పోలీసులతో అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. అధికారులు వచ్చి వడ్లు కొంటామని హామీ ఇస్తేనే హామీ ఇస్తేనే విరమించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మునిపెల్లి వయా చింతల్ చందా బస్సు నడపండి

### - మూడు గ్రామాలకు నిలిచిన బస్సు సర్వీసును పునరిద్ధరించాలని వినతి

**లక్ష్మణచాంద,మే 8,సూర్య మేజర్ న్యూస్**

మునిపెల్లి వయా చింతల్ చంద బస్ నడపాలని నిర్మల్ ఆర్టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ కు పలువురు లక్ష్మణచంద బిజేపి మండల నాయకులు విజ్ఞప్తి చేశారు. బస్ సర్వీసులు లేక మునిపెల్లి మల్లాపూర్, మాచాపూర్ గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందులో పేర్కొన్నారు. ఉదయం ఒకటి,సాయంత్రం ఒకటి వచ్చే సర్వీసులు కూడ నిలుపుదల చేయటం వలన ఈ ఇబ్బందులు ఇంకా అధికమయ్యాని తెలిపారు. అను నిత్యం మండల కేంద్రానికి బ్యాంకు,ప్రభుత్వ కార్యాలయాల, వారసంత, ఇతర సేవలకోసం వెళ్ళటానికి అసలు ఎలాంటి ప్రయాణ సౌకర్యం లేదని అందువలన మునిపెల్లి వయా చింతల్ చందా సర్వీసును ఉదయం, సాయంత్రం కనీసం రెండు ట్రిప్పులు నడపాలని విన్నవించారు. దీనిపై ఆర్టిసి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.వినతి పత్రం సమర్పించిన వారిలో అయిండ్ల భూపాల్ రెడ్డి,సురకంటి ముత్యం రెడ్డి,అడ్వాల రమేశ్,అడిచెర్ల రవికుమార్,కమల్ కోట వెంకట్ రెడ్డి,ధశగౌడ్ తదితరులు ఉన్నారు.

# జాతీయ చేనేత అవార్డు కొరకు దరఖాస్తుల స్వీకరణ

### - చేనేత, జౌళి, దుస్తుల ఎగుమతి శాఖ సంచాలకులు డా. అలుగు వర్షిని

**ఆసిఫాబాద్ ,08 మే, సూర్య మేజర్ న్యూస్**

2023 సంవత్సరానికి గాను జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం క్రింద సంత్ కబీర్, జాతీయ చేనేత అవార్డు కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు చేనేత, జౌళి, దుస్తుల ఎగుమతి శాఖ సంచాలకులు డా. అలుగు వర్షిని ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత రంగం, డిజైన్ డెవలప్‌మెంట్, ఎన్.హెచ్.డి.పి. క్రింద చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ రంగంలో తమ అత్యుత్తమ గుర్తింపు కోసం చేనేత నేత కార్మికులు, డిజైనర్లు, విక్రయదారుల నుండి ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అవార్డుల కోసం నేత విభాగంలో విజేతలను 3 అంచెల ఎంపిక ప్రక్రియ (జోనల్, హెడ్ క్వార్టర్, జాతీయస్థాయి ఎంపిక కమిటీ), ప్రవేశాల ఎంపిక ద్వారా ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, మార్గదర్శకాలు, ఇతర వివరాల కొరకు ఆన్ లైన్ లో www.handlooms.nic.in వెబ్‌సైట్ లో సంప్రదించవచ్చని, ఫిజికల్ దరఖాస్తును నిర్ణీత సమయంలోగా వీవర్ సర్వీస్ సెంటర్-హైదరాబాద్‌లో సమర్పించాలని తెలిపారు.

## బాల్య వివాహాల పై అవగాహన సదాస్సు

### - బాల్యవివాహాలను అరికట్టడంలో సమాజా పాత్ర కీలకం బోథ్ ఎస్సై రాములు



**బోథ్, మే 8,సూర్య మేజర్ న్యూస్**

సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టవలసిన బాధ్యత ఈ సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని బోథ్ ఎస్ఐ రాములు అన్నారు. బుధవారం బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు - బాల్యవివాహాలతో కలిగే అనార్థాలపై ఏర్పాటు చేసినా కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ రాములు మాట్లాడుతూ బాల్యవివాహాలు వల్ల కలిగే అనార్థాల గురించి స్పష్టంగా చేసుకోబోయే ప్రతి మహిళ యువతీ యువకులు ముందుగా తమ యొక్క వయసు నిర్ధారణ చేసుకొని ఒక మంచి ఉన్నత స్థానంలో స్థిరపడి ఉద్యోగమ ప్రైవేటు ఉద్యోగము స్వయం ఉపాధి పొంది తమ కాళ్ళ పై తాము బతుకుతామని ధీమా ఉన్నప్పుడే మంచి చెడులు ఆలోచించుకొని పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను కోరారు .. 18 సంవత్సరాల లోపు మహిళలు 21 సంవత్సరాల్లోపు పురుషులకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని. పెళ్లి చేసుకునే వారు ఎవరైనా సరే మహిళలకు 18 సంవత్సరాలు పురుషులకు 21 సంవత్సరాలు ఉంటేనే వారికి పెళ్లికి అర్హత ఉంటుందని అన్నారు. చట్టం ప్రకారం చట్టాన్ని ఉలగించి ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే పెళ్లి చేసి వారి యొక్క కుటుంబంలోని సభ్యులతో పాటు పురోహితుడు పెళ్లి చేసుకునేవారు పెళ్లి చేయించేవారు వధువు వరువుల చుట్టాలు బంధువులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది అన్నారు. ప్రతి ఒక్క యువతి యువకులు దేశ భవిష్యత్తు కోసం రాబోయే తరాల కోసం పది మందికి ఆదర్శంగా పెళ్లి జంట ఉండాలంటే ప్రతి ఒక్కరు విద్య అనే ఆయుధాన్ని చదువుకొని విద్యావంతులై మంచి ఉద్యోగులలో ప్రైవేటు ఉద్యోగులలో స్థిరపడి అప్పుడే పెళ్లిళ్లు చేసుకుంటే వారి కుటుంబాలు పిల్లలు హాయిగా జీవించే అవకాశం ఉంటుందని అన్నారు. కొన్ని కుటుంబాలలో పేదరికం వల్ల చిన్న వయసులనే పెళ్లి చేయడం వల్ల పెళ్లి చేసుకుని వధువుకు రాబోయే రోజులలో ఆమె ఆరోగ్యంతో పాటు పుట్టబోయే పాప వికలాంగులాగా అనారోగ్యంతో పుడతారని తల్లి పుట్టబోయే కొడుకు తల్లి ఆరోగ్య%శీ% సహకరించకపోతే పాపా తల్లితో సహా మరణించె ఆకాశముంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పెళ్లి అనే రెండు అక్షరాలలో 100 సంవత్సరాలకు భార్యాభర్తలకు సంబంధించిన పెళ్లి జంట వాళ్ళ కుటుంబం జీవితం ఆధారపడి ఉంటుందండి అన్నారు. ఒకటికి పది సార్లు పెళ్లి అనే రెండు అక్షరాలలో మంచి చెడులు తెలుసుకొని నేటి యువతీ యువకులు పెళ్లిళ్లు చేసుకోవాలని విద్యార్థినులను కోరారు. బాల్య విహాలు చేసుకునే వారిపై చేసే వారి పైన చట్టం తీసుకునే చర్యల గురించి చెట్టాల గురించి బోథ్ ఎస్సై రాములు అధికారులకు అంగనవాడి ఉద్యోగులలు ఐకెపి ఉద్యోగులకు అధికారులకు కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో మండల విద్యాధికారి భూమారెడ్డి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆరోళ్ల సతీష్ ఈజీఎస్ ఏపీవో జగదీ రావు ఎంపీఓ మహేందర్ ఐకెపి ఎపిఎం మాధవ్ బోథ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రేమల మాత్రమే మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మాసం అనిల్ పక్షి ప్రేమేకుడు జక్కాల వెంకటేష్ ఐకెపి సిసిలు లక్ష్మయ్య గంగాధర్ శకుంతల మౌనిక పోసాని విజయలక్ష్మి గంగాధర్ సుభద్ర వివో ఏలు గంగామణి జలపతి భీమ్రావు దేవిదాస్ అంగనవాడి వర్కర్లు కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేత



**నిర్మల్ ,మే 08, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య నగర్లో ప్రభుత్వ భూమిని కాపాడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆ స్థలంలో నిరుద్యోగులకు ఉపయోగపడేలా అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంతం గణేష్, ఉన్నారు.

## విద్యాశాఖ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి



**నిర్మల్ ,మే08, సూర్య మేజర్ న్యూస్**

టెట్ పై నిర్లక్ష్యం వహించిన విద్యాశాఖ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని జాక్టో, యూఎస్పీసీ నాయకులు అన్నారు. బుధవారం నిర్మల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష వివాదాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యాశాఖ కమిషనర్ పై చర్య తీసుకుని టెట్ అప్లికేషన్ ఫీజును ఉపాధ్యాయులకు తిరిగి చెల్లించాలన్నారు.

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
## -ఎంపీ అభ్యర్థి సుగుణ

**లోకేశ్వరం,మే 08,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ప్రచార సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క పాల్గొని అదిలాబాద్ ఎంపీ అభ్యర్థి సుగుణకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దేశ భావితరాల కోసం త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశానికి అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని తెలియజేస్తూ ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపిస్తే లోకేశ్వరం మండలాభివృద్ధికి తాను ముందుండి పనులు చేసి చూపిస్తామని తెలియజేశారు. ఎంపీ అభ్యర్థి సుగుణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకం,ఆరోగ్యశ్రీ,108 వంటి పథకాలు ప్రారంభించిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో వస్తే 400 రూపాయలు ఉపాధి హామీ కూలీలకు కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి,వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్,విట్టల్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత కరెంటు,అమలు చేశారని,రానున్న రోజుల్లో రైతులకు రుణమాఫీ జరుగుతుందని భరోసా ఇచ్చారు.త్వరలోనే అర్లీ బ్రిడ్జి కూడా అతి త్వరలో నిర్మించడం జరుగుతుందని మండల ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని భారీ మెజార్టీతో ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,ఎంపీపీ లలిత భోజన్న, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో నిర్మల్ జిల్లా చించోలి వాసి మృతి

**బోథ్ 08 మే సూర్య మేజర్ న్యూస్,**



వడదెబ్బతో నిర్మల్ జిల్లా చించోలి వాసి మృతి చెందిన సంఘటన బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ మండలం వదూర్ ,గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం , చించోలి గ్రామానికి చెందిన కందుకూరి రాములు(60) బుధవారం వదూర్,గ్రామంలో ఉన్న చుట్టాలు ఇంటికి మిట్ట మధ్యాహ్నం చేరుకుని ఊరు చివర ఉన్న తెల్ల కల్లు దుకాణం వైపు వెళ్ళాడని,అక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందాడని స్థానికులు తెలిపారు.గమనించిన స్థానికులు గుర్తు పట్టి కుటుంబీకులకు సమాచారం అందించారు.శవం వద్దకు చేరుకున్న కుటుంబీకులు ప్రైవేటు వాహనం ద్వారా శవాన్ని ,తన సొంత గ్రామం చించోలికి తీసుకెళ్ళారు.

## బీసీ కులాల అభివృద్ధికి పాటుపడే వారికి ఓటేయండి
## -బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి

**భైంసా,మే 08,సూర్య మేజర్ న్యూస్**



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎవరైతే బీసీ హక్కుల గురించి మాట్లాడుతారో వారికి మాత్రమే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెటపో శెట్టి పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు. అంతేకాకుండా ఈడబ్ల్యూఎస్ వారికి 10శాతం రిజర్వేషన్ ప్రకటించినట్లుగానే బీసీలకు కూడా జనాబా ప్రకారం 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు.అలాగే బీసీలకు చట్ట సభల్లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బీసీ కులస్తులను సకల సామాజిక రంగాల్లో అభివృద్ధి చేసే పార్టీలకు మాత్రమే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి:చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్

**వేమనపల్లి,08మే, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటుహక్కును నిజాయితీగా నిర్వర్తించుకోవాలని చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమనపల్లిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల రక్షణకు పోలీసులు నిత్యం కృషి చేస్తారని రాబోయే ఎన్నికల్లో వంద శాతం ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతలు కట్టుదిట్టం చేస్తున్నామన్నమని ఎవరైనా అక్రమ కార్యాలకలపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలుంటాయన్నారు.యువత బాధ్యత గా ఉండాలని,అసంఘటిత చర్యలకు పాల్పడితే జీవితం రోడ్డు పాలు అవుతుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ ఓటు వేసేందుకు యువత తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్,కొటపల్లి ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అకాల వర్షం...అపార నష్టం

- రైతులను నిండా ముంచిన వడగండ్ల వాన
- తమని ఆదుకోవాలని రోడ్డుపై బైఠాయించిన రైతులు



**వేమనపల్లి ,08మే,సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం ఈదురు గాలులతో కురిసిన రాళ్ల వర్షానికి వేమనపల్లి మండలంలో పాటు గ్రామాలలో కూడా వరి పంట నెల మట్టమైంది వడ్లు రాళ్ళతాకిడికి రాలి నెలపాలై అపారమైన నష్టం జరిగిందని,పలు గ్రామాలకు చెందిన రైతులు అందరూ కలిసి తహసిల్దార్ కార్యాలయంలో చేరుకొని తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో రికార్డు అసిస్టెంట్ హుస్సేన్కి వినతి పత్రం అందజేశారు.ఆ తర్వాత అందరూ కలిసి రోడ్డుపై బైఠాయించి రైతులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ వరి పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.పంట నష్టం జరిగి 24 గంటలు గడిచిన ఏ అధికారి రైతులను ఓదార్చడానికి నష్టం అంచనా వేయడానికి రావడం లేదని తమ పంట నష్టాన్ని పరిశీలించి తగిన నష్టపరిహారం ఇప్పించి ప్రభుత్వాన్ని నివేదిక పంపించాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కర్రు వెంకటేశం,రైతులు గుండె రవి,ఎనుగంటి శేఖర్ రెడ్డి,చౌదరి సత్తయ్య,కాటెల రాజన్న,అందె ప్రభాకర్ సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పై అవగాహన



**లక్ష్మణ చాంద,మే 8,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో ఆరోగ్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ పై అవగాహన కల్పించి వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎండలో పని చేసేటప్పుడు ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ,ఆశా కార్యకర్త శారద పాల్గొన్నారు.

## మిస్సయిన రెండు సెల్ ఫోన్లను అప్పగించిన సీఐ సతీష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 మే సూర్య మేజర్ న్యూస్**

గత సంవత్సరం డిసెంబర్లో బోయిని తిరుపతి రవిచంద్ర కాలనీ వాసుడు ఇతను గత సంవత్సరం డిసెంబర్ నెలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మరొకరు పొలగని రాజన్నఆసిఫాబాద్మార్కెట్లో మిస్సింగ్ అయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పోలీసులు సెల్ ఫోన్లను ఈనెల ట్రేస్ అవుట్ చేశారు. ట్రేస్ అవుట్ అయిన రెండు మొబైల్ను బోయిని తిరుపతి, రాజన్నలకు అప్పగించడం జరిగింది. ceir portal లో అప్లోడ్ చేసి మొబైల్ ట్రేస్ అవుట్ చేయడంలో సిబ్బంది రుకియా సుల్తానా సహకరించినట్లు సీఐ సతీష్ తెలిపారు. కావున, ఎవరైనా మొబైల్ ఫోన్ పోయినట్లయితే ceir portal వినియోగించుకోవాలని తెలిపారు.


